మొదటి భాగం

మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ

# ఆత్మస్తుతి

# صفات مرزا

కూర్పు :

అల్లామా సనావుల్లాహ్ అమృత్‌సరీ (రహ్మాలై)

ఫాతెహె ఖాదియాన్

అనువాదం:

హనీఫా అహ్మదీయా

ప్రకాశకులు :

మర్కజ్ దారుల్‌బిర్

అహ్మద్ నగర్, పెడన, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 08672 200003, 9912193013

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో..

# మిర్జా స్వయం పొగడ్తలు

అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు :

"30 అసత్య 'దజ్జాల్'లు రానంత వరకు ప్రళయం సంభవించదు. వారిలో ప్రతి ఒక్కడు 'నేను దైవ ప్రవక్తను' అని ప్రకటించుకుంటాడు".

(సహీహ్ బుఖారీ)

ఇలా ప్రకటించుకునే వారిలో మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియాని కూడా ఒకడు.

అతను తన గురించి అనేక విధాలుగా గొప్పలు చెప్పుకున్నాడు. కొన్ని చోట్ల తనను అల్లాహ్ కంటే కూడా ఉన్నతుడుగా చిత్రీకరించుకున్నాడు. అతను చెప్పుకున్న స్వయం పొగడ్తల్లో కొన్నింటిని ఇక్కడ ప్రస్తావిస్తున్నాము.

1. "నా పాదం అన్ని విధాల ఔన్నత్యముగల ఘనతలు అంతమయ్యే గోపురంపై ఉంది".

(ఖుత్బయె ఇల్హామియ,పేజి 1/53)

2. "నా పీఠం అన్ని పీఠాల కన్నా ఎత్తులో అధిష్టించబడింది".

(హఖీఖతుల్ వహీ – పేజి : 89)

3. "నా రాకతో సూర్యుడులాంటి పెద్ద పెద్ద శక్తి వంతులే అస్తమించిపోయారు".

4. "నేను స్వప్నంలోనే (కలలోనే) దేవునిగా మారి పోయాను. అప్పుడు నేను కూడా నిజంగానే దేవుడని నిశ్చయించుకున్నాను. ఆ తరువాత నేను భూమ్యాకాశాలను సృష్టించాను".

(ఆయినయె-కమాలాత్ :564)

5. "అల్లాహ్ 'అర్ష్' పీఠం పై నన్ను ప్రశంసిస్తు న్నాడు". (అన్జామె- ఆథమ్:55)

6. "నేను అల్లాహ్ వద్ద అతని సంతాన స్థానంలో ఉన్నాను". (అర్బయీన్ :1/11)

7. "నన్ను వ్యతిరేకించిన ముస్లింలు అక్రమ సంతానం". (ఆయినయె-కమాలాత్ : 548)

8. "మృతులకు ప్రాణం పోసే, జీవులను మరణిం పజేసే శక్తి నాకు ప్రసాదించబడింది".

(ఖుత్బయె-ఇల్హామియా :23)

9. నా ప్రత్యేకతను గురించి ఇలా తెలుపబడింది: "ఆయన తన మనోభిరామంగా ఏదీ చెప్పడు".

అంటే మిర్జా ఏ విషయాన్ని గురించి కూడా తన స్వంత నిర్ణయంతో ప్రస్తావించడు".

(ఇష్తిహారె ఇనామీ-500, పేజి :24)

10. "మీరు తెలుసుకోండి! అల్లాహ్ కరుణ, కటాక్షాలు నాతోనే ఉన్నాయి. అల్లాహ్ ఆత్మ నాలోన చెబు తుంది". (అన్జామె-ఆథమ్:176)

ప్రియ మిత్రులారా..!

పైన పేర్కొనబడిన వాక్యాలు ఒకదానికొకటి భిన్నంగా వున్నాయి. ఓ సందర్భంలో మిర్జా 'నేనే ప్రవక్త' నని అంటాడు. మరో సందర్భంలో 'నేనే దైవమ'ని తనను పొగుడుకున్నాడు. మానవుడు ఎంత ఎదిగినా దైవం, సృష్టికర్త కాలేడు. ఇలాంటి అనేక ప్రస్తావనల తరువాత మిర్జా వ్యాఖ్యలను గమనించేవారికి మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ వాదనలు ఎలాంటివో తెలిసిపోతుంది.

ఇక ఈ వాస్తవం తెలిసిన తరువాత మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ అసత్య పలుకులను గర్హించటం, వాటికి దూరంగా ఉండటం, ఇతరులకు కూడా వాటి గురించి అవగాహన కల్పించడం మన కర్తవ్యం అవుతుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి

**MARKAZ DARULBIR**

Ahmed Nagar, PEDANA - 521366

Krishna Dist. A.P. Ph : 08672 200003, 9912193013